పచ్చదనం



చూడడానికి రెండుకళ్లు సరిపోవడం లేదు కదూ.. ఇంతటి పచ్చదనం చూసి కోనసీమ అనుకునేరు... ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధి ఎదులాబాద్ లక్ష్మీనారాయణ ఆయకట్టు కింద పొలాలు కనుచూపు మేర పచ్చదనంతో కనువిందు చేస్తున్నాయి. ఈ చెరువు కింద 2వేల ఎకరాల్లో వరి, 500 ఎకరాల్లో ప్యారాగడ్డి సాగు చేశారు. మూసీ పరీవాహక ప్రాంతం కావడంతో నిత్యం పచ్చదనంతో కళకళాడుతోంది. వరిపైరు మధ్యలో పెద్దపెద్ద తాటి చెట్లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. నారపల్లి నుంచి ఎదులాబాద్ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాదారులు, ప్రకృతి ప్రేమికులు ఈ పచ్చదనాన్ని చూసి పరవశించి పోతున్నారు.

- ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 18



ఎబ్బనూర్ చెరువులో తేలిన విగ్రహాలు

అయ్యో..గణపయ్యా!

ధారూరు, సెప్టెంబరు 18: ఎబ్బనూర్ చెరువులో నిమజ్జనం చేసిన వినాయకులు పైకి తేలాయి. వికారాబాద్ పట్టణంలోని వినాయక విగ్రహాలు, పరిసర గ్రామాల వినాయకులను భక్తులు మంగళవారం రాత్రి ఎబ్బనూర్ చెరువులో చెరువులో నిమజ్జనం చేసి వెళ్లిపోయారు. బుధవారం ఉదయం నిమజ్జనం చేసి వినాయకులు చెరువు నీటిలో తేలియాడుతూ కనిపించాయి. చెరువు నీటిలో చెత్తాచెదారం పేరుకుపోయింది. చెరువునీరు కలుషితమై అందులో ఉన్న చేప చనిపోయే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నిమజ్జనం చేసిన వినాయకులు నీటిలో కరిగిపోయి వాటి వ్యర్థాలు చెరువు నీటిలో కలుస్తాయని, ఆ నీటిని పశువులు తాగితే అనారోగ్యం పాలవుతాయని కాపరులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో తేలిన విగ్రహాలను, చెత్తాచెదారాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

సంపూర్ణంగా రుణమాఫీ చేస్తాం

● కల్యాణ చెక్కుల పంపిణీలో స్పీకర్ ప్రసాద్‌కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

ధారూరు, సెప్టెంబరు 18: రైతులకు రూ.2లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేస్తామని, రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందకూడదని శాసన సభ స్పీకర్ ప్రసాద్‌కుమార్ తెలిపారు. ధారూరు రైతు వేదికలో 29 కల్యాణలక్ష్మి, ఒక షాదీముబారక్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకుముందు ఎబ్బనూర్ గేట్ వద్ద నిర్మించిన బస్‌షెల్టర్‌ను ప్రారంభించారు. అనంతరం రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 31 లక్షల మందికి పంట రుణమాఫీ జరిగిందని, ఇంకా 4.72 లక్షల మందికి రుణమాఫీ జరుగాల్సి ఉందని, వారంరోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుని రైతులందరి రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో ఒక తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చామని, రాష్ట్రం ఆర్థికపరిస్థితిని గత పాలకులు చిన్నాభిన్నాం చేసినందున అలస్యం అవుతున్న విషయాన్ని గమనించాలని కోరారు. కేటీఆర్, హరీశ్‌రావులు అబద్ధాలు మాట్లాడుతున్నారని, మనిషికోమాట మాట్లాడుతున్నారన్నారు. ధారూరు మండలంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బాగు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మాన్‌సింగ్, ధారూరు పీఏసీఎస్ చైర్మెన్ వై.సత్యనారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పి.రాములు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, తహసీల్దార్ సాజిదా బేగం, కాంగ్రెస్ నాయకులు విజయబాస్కర్ రెడ్డి, రాజేందర్ రెడి, రాంరెడ్డి, బుజ్జయ్యగౌడ్, బాబాఖాన్, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల పేర్లు తొలగించండి

ఎన్నికల కమిషన్‌కు పంచాయతీరాజ్ కమిషనర్ లేఖ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): నగర శివార్లలోని పురపాలికల్లో ఇటీవల విలీనం చేసిన గ్రామాల పేర్లను పంచాయతీ ఎన్నికల పక్రియ నుంచి తొలగించాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ అనితారామచంద్రన్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ఇటీవల నగర శివార్లలోని రీజినల్ రింగురోడ్డుకు ఆనుకుని ఉన్నగ్రామాలను ప్రభుత్వం సమీప పురపాలికల్లో విలీనం చేసిన సంగతి తెలిసిందే. ఈమేరకు ప్రభుత్వం ఆర్డినెన్స్ కూడా జారీ చేసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 40 గ్రామాలను శివారు పురపాలికల్లో విలీనం చేశారు. ఇదిలా ఉంటే త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో వీలీన గ్రామాల పేర్లను పంచాయతీ ఎన్నికల ప్రక్రియ నుంచి తొలగించాలని పంచాయతీ రాజ్‌శాఖ కమిషనర్ కోరారు.

భవనాలు, లేఅవుట్లకు లభించిన అనుమతుల సంఖ్య

ప్రాంతం	భవనాలు	లేఅవుట్‌లు
రంగారెడ్డి జిల్లా		
పెద్ద అంబర్‌పేట	3,562	12
బడంగ్‌పేట	13,637	19
జల్‌పల్లి	425	05
మీర్‌పేట	1,601	00
శంషాబాద్	115	03
తుర్కయంజాల్	7,457	16
మణికొండ	1,630	00
నార్సింగ్	702	10
బండ్లగూడజాగీర్	4,124	01
ఆదిభట్ల	740	30
తుక్కుగూడ	1,079	52
మేడ్చల్ జిల్లా		
బోడుప్పల్	7,445	02
పీర్జాదిగూడ	4,381	02
జవహర్‌నగర్	70	00
దమ్మాయిగూడ	3,369	12
నాగారం	3,993	08
పోచారం	4,165	09
ఘట్‌కేసర్	1,814	11
గుండ్లపోచంపల్లి	815	06
తూంకుంట	1,062	20
నిజాంపేట	1,355	04
కొంపల్లి	890	07
దుండిగల్	3,422	43
మొత్తం	67,853	272



తుక్కుగూడలో రియల్ భూమ్

✦ శివారు మున్సిపాలిటీల్లో అగ్రస్థానం ✦ గడిచిన ఐదేళ్లలో అత్యధిక లేఅవుట్లు

✦ ఉమ్మడి జిల్లాలో 67,853 భవన నిర్మాణాలు ✦ అనుమతుల జారీలో బడంగ్‌పేట ముందంజ

తుక్కుగూడ మున్సిపాలిటీలో రియల్ జోరు కొనసాగుతోంది. గడిచిన అయిదేళ్లలో ఈ పురపాలిక పరిధిలో రాష్ట్రంలోనే అత్యధిక లేఅవుట్లకు అనుమతులు జారీ కావడం గమనార్హం. భవన నిర్మాణ పర్మిషన్లలో బడంగ్‌పేట పురపాలిక ముందంజలో ఉంది. ఇక్కడ అయిదేళ్లలో భవన నిర్మాణాలకు అధికంగా అనుమతులు జారీ అయ్యాయి. ఔటర్ రింగ్‌రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ దూకుడు ఎక్కువగా కనిపిస్తోంది.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా/ మేడ్చల్ జిల్లా ప్రతినిధి) : ఉమ్మడి జిల్లా పరిధిలోని 23 పురపాలికల్లో అయిదేళ్లలో 67,853 భవన నిర్మాణాలకు ప్రభుత్వం (హెచ్‌ఎండీఏ, మున్సిపల్‌శాఖల నుంచి) అనుమతులు జారీ చేసింది. అలాగే 272 లేఅవుట్లకు అనుమతులు ఇచ్చింది. తాజాగా నగర శివార్లలోని 51 గ్రామాలను శివారు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ మున్సిపాలిటీలన్నింటినీ కూడా జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల శివార్లలోని మున్సిపాలిటీల ప్రగతి వివరాలను ప్రభుత్వం సేకరించింది. రియల్ ఎస్టేట్ అభివృద్ధి, ఇతర రంగాల్లో అభివృద్ధి, పన్నుల వసూళ్లు, నిధుల వినియోగం తదితర అంశాలకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయి అధికారుల నుంచి తీసుకుంది. ఈ డేటా ఆధారంగా హైదరాబాద్ మహానగరాన్ని మరింత విస్తరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ అయిదేళ్లలో శివార్లలో జరిగిన ప్రగతిని దృష్టిలో పెట్టుకుని మరింత అభివృద్ధికి కొత్తబాటలు వేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ వివరాల ప్రకారం ఎయిర్‌పోర్టుకు అత్యంత సమీపంలో ఉన్న తుక్కుగూడ మున్సిపాలిటీ రియల్‌ఎస్టేట్‌లో ముందంజలో ఉంది. ఇక్కడ అత్యధికంగా అయిదేళ్లలో 52 లేఅవుట్లకు అనుమతులు జారీ చేశారు. అలాగే దుండిగల్‌లో 42, ఆదిభట్లలో 30 లేఅవుట్లకు అనుమతులు ఇచ్చారు. ఇక భవన నిర్మాణాల్లో బడంగ్‌పేట దూసుకుపోతోంది. ఇక్కడ అత్యధికంగా అయిదేళ్లలో 13637 భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చారు. తరువాత తుర్కయాంజల్‌లో 7457 భవనాలకు, బోడుప్పల్‌లో 7445, పీర్జాదిగూడలో 4381, బండ్లగూడ జాగీర్‌లో 4124భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేశారు.

అక్రమాలు అధికమే...

ఇదిలా ఉంటే అక్రమ లేఅవుట్లు, అక్రమ నిర్మాణాలు కూడా శివారు మున్సిపా లిటీల్లో అధికంగా ఉన్నాయి. పాత పంచాయతీ లేఅవుట్ల పేరుతో ఇప్పటికీ కొందరు వెంచర్లు నిర్మిస్తున్నారు. గతంలో పనిచేసిన సర్పం చ్‌లు, పంచాయతీ కార్య దర్శుల సంతకాలను ఫోర్జరీ చేయడం లేదా దొడ్డిదారిన వారితోనే పాత తేదీల్లో సంతకాలు చేయించి తప్పుడు పత్రాలు సృష్టిస్తున్నారు. ఇలా శివార్లలో వేలాది ప్లాట్లు ఉన్నాయి. తెలిసో తెలియకో కొనుగోలు చేసిన మధ్య తరగతి వర్గాలవారు తరువాత అనుమతులు రాక ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ కింద క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం ఇవ్వడంతో కొందరు దీన్ని సద్వినియోగం చేసుకున్నారు.



అలసత్వం

మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటును పట్టించుకోని అధికారులు

- నిర్వహణ ప్రాంతాల్లో భవనాల కొరతే ప్రధాన సమస్య
- మేడ్చల్ జిల్లాలో ఒక్కటి కూడా ప్రారంభానికి నోచుకోని వైనం
- ఉపాధి చూపాలని స్వయం సహాయసంఘాల వేడుకోలు

మేడ్చల్ సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పలు పథకాలను చేపడుతున్నది. వారు ఆర్థిక శక్తిమంతులుగా తీర్చిదిద్దేందుకు ఇందిరమ్మ మహిళాశక్తి పథకం అమలు చేస్తోంది. గ్రామీణ ప్రాంత మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనేది దీని ముఖ్యఉద్దేశ్యం. ఇందులో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు కు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోనే మొట్టమొదటగా సెక్రటేరియేట్‌లో మేడ్చల్‌జిల్లా మహిళలచే మహిళా క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. అది విజయవంతంగా నడుస్తున్నది. కానీ జిల్లాలో ఇప్పటి వరకు ఒక్క మహిళా క్యాంటీన్‌ను కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల అలసత్వానికి అద్దం పడుతోంది. జిల్లాలో ఎక్కడెక్కడ మహిళా క్యాంటీన్ల ఏర్పాటు చేయాలో అధికారులు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశారు. మొదటగా కలెక్టరేట్‌లో మహిళా క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని అంతా సిద్ధం చేశారు. కానీ అది కూడా ప్రారంభానికి నోచుకోలేదు. మహిళా క్యాంటీన్లను ఆసక్తి గల స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తోంది. జిల్లాలో ఈ ప్రక్రియ మందకొడిగా సాగుతోందన్న విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

తొలి విడతలో...

జిల్లాలో తొలివిడతగా కలెక్టరేట్, మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్, రైల్వేస్టేషన్, జనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. వీటికిగాను స్వయం సహాయ సంఘాల సభ్యులు, స్థలాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని గతంలోనే ఉన్నతాధికారులు ప్రకటించారు. జన సంచారం అధికంగా ఉండే ప్రభుత్వ కార్యాలయాలు, లేదా ప్రాంతాలను ఎంపికకు చర్యలు చేపట్టారు. నిర్వాహకులకు అద్దె భారం లేకుండా చూసేందుకు ప్రభుత్వ భవనాల్లోనే క్యాంటీన్లు ఏర్పాటు చేయాలనేది ఉన్నతాధికారుల ఉద్దేశం. రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్ విజయవంతంగా లాభాల బాటలో కొనసాగుతోంది. కలెక్టరేట్‌లో కూడా ప్రారంభిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నప్పటికీ అధికారుల అలసత్వంతో ప్రారంభానికి నోచుకోవడం లేదు. జిల్లాలో పలు చోట్ల మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భవనాల కొరతే ప్రధాన సమస్యగా మారినట్లు తెలుస్తోంది. వేగంగా ఉపాధి కల్పించాలని స్వయం సహాయక సంఘాల మహిళలు కోరుతున్నారు.

పాంబండ గిరి ప్రదక్షిణ

పౌర్ణమి సందర్భంగా హిందు బంధువుల ఆధ్వర్యంలో బుధవారం కులకచర్ల మండలంలోని పాంబండ గిరి ప్రదక్షిణ ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి. ప్రతీనెల పౌర్ణమి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రదక్షిణలో పాల్గొంటున్నారు.

- కులకచర్ల, సెప్టెంబరు 18



చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు గల్లంతు

● ఒకరి మృతదేహం లభ్యం... మరొకరి కోసం గాలింపు



విల్సన్ మృతదేహం

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 18 : చెరువులో ఈతకు వెళ్లిన ముగ్గురిలో ఇద్దరు గల్లంతయ్యారు. ఈ ఘటన బుధవారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మునీరాబాద్ గ్రామంలోని క్రికెట్ మైదానంలో కూలీపని చేసే పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన నెల్సన్ (35), దీపు(29)లు మరో యువకుడితో కలిసి అరికెలగూడ గ్రామాలోని కోమటికుంట చెరువులో ఈతకొట్టడానికి వెళ్లారు. ఈక్రమంలో కుంట దిగిన ఇద్దరు నీట మునగడంతో వారితో పాటు ఉన్న మరో యువకుడు గ్రామస్తులకు తెలియజేవారు పోలీసులకు తెలిపారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా సాయంత్రం విల్సన్ మృతదేహం లభించింది. చీకటిపడటంతో మరో వ్యక్తి మృతదేహం కోసం తిరిగి గురువారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. వెలికి తీసిన విల్సన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ సత్యనారాయణ తెలిపారు.

చివరి మజిలీ సాగేదెలా?

- అసంపూర్తిగా వైకుంఠధామాలు
- పలు చోట్ల విద్యుత్, నీటివసతి కరువు

7

పకడ్బందీగా ఓటరు జాబితా తయారీ

● అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

7

చివరికి మిగిలింది కన్నీరే..

నాటేసే సమయానికి ఎండిన బోరు

విధిలేక పశువులను మేపుతున్న రైతు

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో ఈ ఏడాది ఆశించిన మేర వర్షాలు కురువలేదు. దీంతో చాలావరకు వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయి. తాటిపర్తికి చెందిన చాకలి జంగయ్యకు రెండు ఎకరాల భూమి ఉంది. అది కూడా నిషేధిత జాబితాలో ఉంది. పంట సాగుకు తెలిసిన వారి వద్ద రూ. 50వేల వరకు అప్పు చేశాడు. పొలం దున్ని వరి నారు పోశాడు. నాటు వేద్దామనుకునే సమయానికి బోరు పూర్తిగా ఎండిపోయింది. నాలుగు రోజుల నుంచి చుక్కనీరు రాకపోవడంతో విధిలేక నారు మడిలో పశువులను మేపుతున్నాడు.

-యాచారం, సెప్టెంబరు 18 :



తాటిపర్తి గ్రామంలో నారు మడిలో పశువులను మేపుతున్న రైతు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

శంకర్‌పల్లి, సెప్టెంబరు 18: చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈఓ సుశీందర్‌రావు అన్నారు. బుధవారం ఆయన శంకర్‌పల్లిలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అంటూ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులే తల్లిదండ్రులుగా వ్యవహరించి మంచి చెడ్డలు చూసుకోవాలన్నారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటుగా ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ మధురవేణి పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ

వ్యక్తిగత శుభ్రతను విధిగా పాటించాలి

పెద్దేముల్, సెప్టెంబరు 18 : వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని ఎంపీవో రతన్‌సింగ్ సూచించారు. మండలంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కందనెల్లి గ్రామంలో విద్యార్థుల చేత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తా వద్ద మానవహారం ఏర్పాటు చేసి అధికారులు విద్యార్థులు, గ్రామస్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శివకుమార్, పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.



మానవహారంలో విద్యార్థులు



రాజకీయ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

పకడ్బందీగా ఓటరు జాబితా తయారీ

వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

కొడంగల్, సెప్టెంబరు 18: రాబోయే ఎన్నికలకు ఓటరు జాబితాను పకడ్బందీగా సిద్ధం చేస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరుజాబితాలో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే అధికారులే స్వయంగా ఇంటికి వెళ్లి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. రాజకీయపార్టీల నాయకులు ఇంటింటి సర్వేలో భాగంగా అధికారులకు సహకరించాలని కోరారు. జాబితాలో ఏవైనా సవరణలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని తెలిపారు. అనంతరం కొడంగల్ పట్టణంలో బీఎల్‌వోలు చేపడుతున్న ఓటరు నమోదు ప్రక్రియను తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీల ప్రతినిధులు సహకరించాలి

వికారాబాద్: ఓటర్ల ముసాయిదా జాబితా తయారీకి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కోరారు. బుధవారం మరో అదనపు కలెక్టర్ సుధీర్‌తో కలిసి పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ముసాయిదా జాబితా తయారీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగ్యా నాయక్ మాట్లాడుతూ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. 19న జరిగే మండల స్థాయి పార్టీల ప్రతినిధుల సమావేశంలో తమ అభ్యంతరాలు, సూచనలు అందజేయవచ్చన్నారు. 26న అభ్యంతరాలు, సూచనలను పరిగణలోనికి తీసుకొని, 28న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామన్నారు. గ్రామాలలో నివసించని వారి పేర్లు, వివాహం చేసుకొని వెళ్లిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని పార్టీల ప్రతినిధులు కోరారు. సమావేశంలో ఇన్‌చార్జి డీపీఓ సంధ్యారాణి, పలు పార్టీల ప్రతినిధులు మహిపాల్, ప్రసాద్, రాజేందర్ రెడ్డి, మల్లేశం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చివరి మజిలీ సాగేదెలా?

- అంసపూర్తిగా వైకుంఠధామాల నిర్మాణం
- పలు చోట్ల విద్యుత్, నీటి వసతి కరువు
- వృథాగా మారిన ప్రభుత్వ ధనం
- పట్టించుకోని సంబంధిత అధికారులు

జీవితంలోని చివరి మజిలీకి ఇబ్బందులు ఉండొద్దనే లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రతీ గ్రామంలో వైకుంఠధామాలు నిర్మించాలని నిర్ణయించింది. కానీ ఆ నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో అవి వినియోగంలోకి రాని పరిస్థితి నెలకొంది. పలు చోట్ల విద్యుత్, నీటి వసతి లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. పెద్దేముల్ మండలంలోని వైకుంఠధామాల నిర్మాణాల దుస్థితిపై కథనం.



అసంపూర్తిగా రుక్మాపూర్ వైకుంఠధామం



అసాంఘిక కార్యక్రమాల ఆనవాళ్లు

నిరుపయోగంగా కొండాపూర్ శ్మశాన వాటిక

పెద్దేముల్, సెప్టెంబరు 18 : వైకుంఠధామాల నిర్మాణాలు ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేస్తూ నిధులు మంజూరు చేసింది. ఉన్నతాధికారులు హడావిడి చేసి స్థలాలు చూడాలని ఆదేశించడంతో చాలా గ్రామాల్లో ఇళ్లకు దూరంగా స్థలాలు కేటాయించారు. ఒక్కో వైకుంఠ ధామం నిర్మాణానికి ఉపాధిహామీ నిధుల నుంచి రూ 12.50లక్షల చొప్పున మంజూరు చేసింది. పెద్దేముల్ మండలంలో 37 గ్రామ పంచాయతీలున్నాయి. వాటిలో 33 పంచాయతీలో వైకుంఠధామాల నిర్మాణాలు పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో జరిగాయి. మిగతా నాలుగు చోట్ల ఉపాధిహామీ అధికారుల ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టారు. ఈ రెండు శాఖల ఆధ్వర్యంలో జరిగిన వైకుంఠధామాలు అన్ని కూడా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో సగం పనులు చేసి వదిలేస్తే మరికొన్ని గ్రామాల్లో అన్ని నిర్మాణాలు జరిగినా నీటి, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయలేదు. దీంతో అవి కూడా నిరుపయోగంగా మారాయి.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

పలు చోట్ల తక్కువ స్థలంలో దహనసంస్కారాలకు మాత్రమే ఉపయోగపడేలా నిర్మించారు. పలు చోట్ల మృత దేహాలను ఖననం చేసే ఆచారాలు కొనసాగుతున్నాయి. దీంతో వైకుంఠధామాల్లో అలాంటి వాటికి అవకాశాలు లేకపోవడం వల్ల కూడా నిరుపయోగంగా మారిపోయాయి. దీంతో నిరుపయోగంగా ఉన్న శ్మశాన వాటికలను కొందరు మందుబాబులు, ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు వాడుకుంటున్నారు. ఊరికి దూరంగా నిర్మించడం వల్ల వాటిపై ఎవరి పర్యవేక్షణ లేక జూదరులకు, మద్యపానం చేసేవారికి అడ్డలుగా మారాయి.

నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి



వైకుంఠధామాల్లో విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చాలా చోట్ల వైకుంఠధామాలు అసంపూర్తిగా మారాయి. కొన్నిచోట్ల నిర్మాణాలు పూర్తయినా వసతులు లేవు. వాడుకలో లేకపోవడం వల్ల నిర్మాణాలు సైతం శిథిలావస్థకు చేరుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి వైకుంఠధామాల నిర్మాణాలు పూర్తిచేసి అన్ని సౌకర్యాలు కల్పించాలి.

-సుధాకర్‌రావు, మంబాపూర్

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

తాండూరు, సెప్టెంబరు 18: రోగులకు మెరుగైన సేవలు అందించాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వైద్యులకు సూచించారు. బుధవారం తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన సందర్శించారు. ఆస్పత్రిలోని రోగుల వార్డును, మరుగు దొడ్లు, మెడిసిన్ స్టోరేజీ, రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగుల వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలోని పీపీ యూనిట్ విభాగం తాండూరు నర్సింగ్ కళాశాలను కూడా ఆయన పరిశీలించారు. అక్కడి తరగతులు, వసతులు సమస్యల గురించి ఆరా తీశారు. ఆయన వెంట తహసీల్దార్ తారా సింగ్, ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ ఆనంద్ తదితరులు ఉన్నారు.

27 నుంచి జిల్లాస్థాయి యువజనోత్సవాలు

యువజన క్రీడలశాఖ జిల్లా అధికారి హన్మంతరావు



వికారాబాద్, సెప్టెంబరు 18 : జాతీయ యువజన ఉత్సవాలు- 2025 లో భాగంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు 27న ఉదయం 10 గంటల నుంచి అనంతగిరిలోని హరిత రిసార్ట్స్ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన , క్రీడల శాఖ అధికారి హన్మంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సాహవంతులైన యువతీయువకులు 15 - 29 ఏళ్ల వయసు గలవారు జానపద బృందం నృత్యం, గీతం, జానపద సోలో వ్యక్తిగత(నృత్యం గీతం), కథ రచన , పెయింటింగ్, ఉపన్యాసం , కవిత్వం, హస్తకళ, వస్త్రకళ వ్యవసాయ ఉత్పత్తులు తదితర పోటీల్లో పాల్గొనాలన్నారు. ఆసక్తిగలవారు వారి పేర్లను యువజన క్రీడల శాఖ అధికారి కార్యాలయంలో లేదా వాట్సాప్ నంబర్ 9676638201 కు పంపించాలన్నారు.

అనుమతులు లేని క్లినిక్స్, డయాగ్నొస్టిక్ సెంటర్లు సీజ్



క్లినిక్‌ను సీజ్ చేస్తున్న అదనపు డీఎంహెచ్‌వో

కులకచర్ల, సెప్టెంబరు 18: చౌడాపూర్ మండల కేంద్రంలో గుర్తింపు లేని ప్రైవేట్ క్లినిక్‌లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలను బుధవారం జిల్లా వైద్యాధికారులు సీజ్ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జీవరాజ్ బుధవారం చౌడాపూర్‌లోని క్లినిక్స్, డయాగ్నొస్టిక్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ అనుమతి లేని ఎస్‌కే డయాగ్నొస్టిక్ సెంటర్, మదీనా క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్, రాజ్యలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, షిఫ క్లినిక్‌లను సీజ్ చేశారు. జిల్లాలోని అన్ని ఆస్పత్రులు, క్లినిక్‌లను తనిఖీ చేస్తామని ఆయన తెలిపారు. డీఎంహెచ్‌వో పాల్వాన్‌కుమార్ ఆదేశాలతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈఎంవో శ్రీనివాస్, వైద్యాధికారి వాజీయుద్దీన్, సీహెచ్‌వో సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, మండల అధికారులు

ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్

తాండూరు రూరల్, సెప్టెంబరు 18 : ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, వారి సేవలు వెలకట్టలేనివని డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను తాండూరు మండల ఎంఈవో కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరంతా మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. సన్మానం పొందిన వారిలో అనిత, అంజయ్య, అరూష, అస్రాఅంజూమ్, భాగ్యశ్రీ, హరిప్రసాద్, బి.కవిత, నర్సింములు, ప్రభులింగస్వామి, రాధిక, రాజ్‌కుమార్, రాకేష్, రమేష్ కుమార్, సమీనాఖాతూన్, అనిత, శ్రీలత, శ్రీనివాస్, ఇ.స్వాతి, స్వప్నకుమారి, సోఫియాబేగం, వసుంధర ఉన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంఈవో వెంకటయ్యగౌడ్, హెచ్‌ఎం మృత్యుంజయ స్వామి, శివకుమార్, నర్స్యానాయక్, వైద్యనాథ్, రాంనర్సింహారెడ్డి, జైపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, నాగప్ప, కిష్టప్ప, వినోద్‌కుమార్, పురుషోత్తంరెడ్డి, యూటీఎఫ్ అధ్యక్షుడు నారాయణగౌడ్, సువర్ణరాణి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు లాభాలు కల్పించడమే సొసైటీల ధ్యేయం

టీఎస్ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు



కూరగాయాలు, పండ్ల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవీందర్‌రావు

శామీర్‌పేట, సెప్టెంబరు 18 : వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను తెచ్చి, రైతులు లాభాలు గడించడమే సహకార సంఘాల(సొసైటీ) ధ్యేయమని టీఎస్ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండల కేంద్రంలోని రైతు సహకార సంఘం కార్యాలయంలో నాబార్డ్, ప్రపంచ బేయర్ సంస్థ, రోస్లిన్ ఆసియా ప్రతినిధి ప్రాజెక్ట్ ప్రతినిధులు భాగస్వామ్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయాలు, పండ్ల కలెక్షన్ సెంటర్‌ను సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డితో కలిసి రవీందర్‌రావు ప్రారంభించారు. అలాగే ఫెస్టిసైడ్, ఎరువుల విక్రయ కేంద్రాన్ని డీసీసీబీ చైర్మన్ సత్తయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ నష్టాలు, దళారీల భారీ నుంచి రైతులను కాపాడి, లాభాలను గడించేలా కూరగాయలు, పండ్ల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కూరగాయాలను గిట్టుబాటు ధరలకు సొసైటీ ద్వారా కొనుగోలు చేయడమే ముఖ్య ఉద్దేశమని, నాణ్యమైన ఎరువులు, పురుగులమందులను కూడా తక్కువ ధరలకు లభ్యమయ్యేలా విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కలెక్షన్ సెంటర్‌లో దళారీ వ్యవస్థ లేకుండా, విలువైన రైతు సమయాన్ని ఆదా చేసేలా శామీర్‌పేట రైతు సంఘంలో కేంద్రాన్ని ఏర్పాటు అభినందనీయమని సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డిని అభినందించారు. మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ నష్టాల ఊబీలో ఉన్న ఈ రైతు సహకార సంఘాన్ని లాభాల బాటలోకి తీసుకొచ్చామన్నారు. అలాగే మండలంలోని రైతులకు అనువుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటును విస్తరించినట్లు తెలిపారు. నాబార్డు వారి రుణసహాయంతో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో అగ్రిఔట్‌లెట్లను, గోదాములను నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సహకార సంఘం వైస్ చైర్మన్ మ్యాకల ఐలయ్య, డైరకర్లు, డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, నాబార్డు సీజీఎం సుశీల, బేయర్ సంస్థ ప్రతినిధి జెర్మివిలియం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలను రూ.26వేలకు పెంచాలి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న శివబాబు, కార్మికులు

శామీర్‌పేట, సెప్టెంబరు 18 : అసంఘటిత రంగంలో ఔట్‌సోర్సింగ్ స్కీంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలను ఇచ్చే వరకు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం, ధర్నాలను చేపడుతామని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు హెచ్చరించారు. బుధవారం ఆయన శామీర్‌పేటలో 'చలో హైదారాబాద్' ధర్నా వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 30న చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న ధర్నాకు అసంఘటిత కార్మికులు, ఐఎఫ్‌టీయూ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఐఎఫ్‌టీయూ నాయకులు బాల్‌నర్సింహ, స్వామి, రమేశ్, సుగుణమ్మ, కమలమ్మ, రాములమ్మ పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



విద్యార్థినికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న కసిరెడ్డి మాలతీరెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 18 : యువ ఇంజనీర్లు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మెగా విద్యాసంస్థల చైర్‌పర్సన్ కసిరెడ్డి మాలతీరెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్, ఎదులాబాద్‌లోని మెగా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. ఉద్యోగాల కోసమే కాకుండ పరిశ్రమలు స్థాపించి ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదుగాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నతశిఖరాలను ఆధిరోహించాలని సూచించారు. భవిష్యత్తులో మంచి స్థానాలకు చేరుకొని తల్లిదండ్రలకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకోరావాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టబద్రులకు పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామసుబ్రమణ్యం వైఎస్‌ప్రిన్సిపల్ సాయి వెంకటకృష్ణ, హెచ్‌వోడీలు సంతోష్, వెంకటేశ్వర్‌రావు, అంజయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్ సీహెచ్‌సీలో కనీస వసతులు కరువు

వార్డులో ఫ్యాన్లు లేక రోగుల అవస్థలు



వార్డులో కనిపించని ఫ్యాన్లు, ఇన్‌సెట్‌లో సీహెచ్‌సీ భవనం

బషీరాబాద్, సెప్టెంబర్ 18: బషీరాబాద్ సీహెచ్‌సీ(కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో కనీస సౌకర్యాలు లేక రోగులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌గా చేరితే వైద్య చికిత్సలు అందడమెమో కానీ కనీస సౌకర్యాల లేక మరింత జబ్బున పడుతున్న దుస్థితి. గత జూలై నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేసి ముగ్గురు వైద్యులు, అవసరమైన వైద్య సిబ్బందిని నియమించారు. ఆ దిశగా ఆసుపత్రిలో ఇప్పటికీ సౌకర్యాల కల్పించకపోవడంతో ఇటు రోగులు, ఆటు వైద్య సిబ్బంది నిత్యం అవస్థలు పడుతున్నారు. ప్రతి నిత్యం ఆసుపత్రికి పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నా వైద్యులు, సిబ్బంది చికిత్సలు అందిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్న ఇన్‌పేషెంట్‌గా చేరితే మాత్రం చిక్కులు తప్పడం లేదు. వార్డులో ఫ్యాన్లు, సక్రమంగా పడకలు, తాగునీరు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర చికిత్స కోసం రాత్రి వేళ ఆసుపత్రిలో ఉండాల్సి వస్తే మాత్రం రాత్రంతా రోగులు జాగరం చేయాల్సిందేనని వారి వెంట వచ్చిన సహాయకులు వాపోతున్నారు. ఫలితంగా నిత్యం ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు సదుపాయాల లేమితో నానా అవస్థలు పడుతున్నారు. వాష్‌రూమ్‌లు, మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేవని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని స్థానిక ప్రజా ప్రతినిధులు చెప్పి మరిచిపోయారని ఇక్కడికి చికిత్స కోసం వచ్చిన పలువురు రోగులు చర్చించుకున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలువురు రోగులు, స్థానికులు కోరుతున్నారు.

గణేశ్ లడ్డూకు భారీ డిమాండ్

గౌడవెల్లిలో అత్యధికంగా రూ.3.11లక్షలు



లడ్డూను వేలం పాటలో దక్కించకున్న కార్తీక్‌రెడ్డి

మేడ్చల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వినాయక నిమజ్జనాలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి లడ్డూ ప్రసాదానికి భారీ డిమాండ్ పలికింది. మేడ్చల్ మండలం గౌడవెల్లిలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో కార్తీక్‌రెడ్డి రూ.3.11లక్షలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఘట్‌కేసర్ : అలాగే పోచారం మున్సిపాలిటీ పరిధిలోని విజయపురి కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డును అశోక్ కుమార్ రూ.2.76 లక్షలకు దక్కించుకున్నాడు. ఆయన వరుసగా మూడో ఏడాది పాట ద్వారా ప్రసాదాన్ని తీసుకున్నాడు. గతంలో రూ.55వేలు, రూ.1.02 లక్షలు చొప్పున పలికింది. అలాగే మణిహారి సొసైటీలో లడ్డువేలం పాటలో అదే కాలనీకి చెందిన కొమ్మినేని శ్రీధర్ రూ.66వేలకు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సామల విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు పద్మినీ, కాలనీ వాసులు సామల యాదిరెడ్డి, సామల బుచ్చిరెడ్డి, కొండల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో కుక్కల బెడద



అయ్యప్పగుడి ప్రాంతంలో కుక్కలు ఇలా..

పరిగి, సెప్టెంబరు 18: పరిగి పట్టణంలో కుక్కల బెడతలో పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. పలు కాలనీల్లో కుక్కలు గుంపులు, గుంపులుగా సంచరిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నాయి. గతంలో కాలనీల్లో కుక్కకాటుకు గురై అస్పత్రులపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వం కూడా కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతుండే తప్ప పరిగిలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునిసిపల్ అధికారులు ప్రాథమికంగా 470 వీధికుక్కలు ఉన్నట్లు గుర్తించారు. కానీ వాస్తవంగా మూడు రెట్లు అధికంగా ఉంటాయని పట్టణవాసులు చెబుతున్నారు. ఎక్కడబడితే అక్కడ గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తున్నాయి. చిన్నపిల్లలను బయటకు వదలాలంటేనే జంకిపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి



రిలే నిరాహార దీక్షలో ప్రజా సంఘాల నాయకులు

బొంరాస్‌పేట్, సెప్టెంబరు 18: రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాని, రుణాలు మాఫీ అయిన రైతులకు కొత్త రుణాలను వెంటనే ఇవ్వాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రెండు రోజులుగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. బుధవారం పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతులతో కలిసి దీక్ష చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీదేవికి ఈ మేరకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చంద్రయ్య, వెంకటయ్య, సూర్యనాయక్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, బుస్స చంద్రయ్య, మల్కయ్య, రమేశ్‌బాబు, లక్ష్మయ్య, బాలు, బలరామ్, శ్రీనివాస్, సుభాష్, శ్రీనివాస్, నర్సిములు, రైతులు అనంతయ్య, రాంచంద్రయ్య, నర్సయ్య పోచమ్మ పాల్గొన్నారు.

నిన్న అక్రమం.. నేడు సక్రమం!

నిలిపేసిన నిర్మాణాలు మళ్లీ ప్రారంభం

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 18 : అనుమతులు లేకుండా వెంచర్‌లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అడ్డుకున్న నిర్మాణ పనులు అక్రమార్కులు తిరిగి మళ్లీ బుధవారం చేపట్టారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా ఆమె నిర్మాణం చేపడుతున్న వెంచర్ వద్దకు వెళ్లి పనులను ఆపే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వారు వినక పోవడంతో చర్యలు తీసుకుంటామని నామమాత్రంగా హెచ్చరించి వెళ్లారు. ఆ అక్రమార్కులు పంచాయతీ కార్యదర్శి మాటను లెక్క చేయకుండా తమ పనులను యథావిధిగా కొనసాగించారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు పంచాయతీ అధికారుల తీరు పట్ల అనుమానాలు వ్యక్తం చేశారు. అనంతరం ఈ విషయాన్ని మండల పంచాయతీ విస్తీర్ణ అధికారి దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందిస్తూ నిర్మాణాలు నిలిపివేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదిక పంపుతున్నామని, అక్రమార్కులు వినని పక్షంలో చేపట్టిన నిర్మాణాలను కూల్చి వేస్తామని హెచ్చరించారు.

పరిగిలో రూ.260కోట్ల రుణమాఫీ

● ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, సెప్టెంబరు 18: పరిగి నియోజకవర్గ పరిధిలో రూ.260కోట్ల రైతు రుణమాఫీ అయినట్లు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. స్థానిక రైతు వేదికలో బుధవారం 24మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్యాంకుల వారీగా అధికారులతో మాట్లాడారు. రైతులను ఇబ్బందులకు గురి చేయరాదని, రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకు అధికారులకు సూచించారు. కులకచర్ల మండలంలో రూ.33కోట్లు రుణమాఫీ అయిందని తెలిపారు. విద్యాశాఖ అధికారులను పాఠశాలల, వసతి గృహాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రైతులు ఆయిల్‌పామ్ సాగు చేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ అధికారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సెర్ప్ కార్యాలయం ఎదుట ఖాళీ స్థలంలో షెడ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కల్లు గీతాకార్మికులు 70మందికి కాటమయ్య కిట్లు పంపిణీ చేశారు. చౌరస్తా లోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యేను విన్నవించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగులయ్య, తహసీల్దార్ మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో వీరస్వామి, ఎంఈవో హబీబ్ అహ్మద్, ఏపీఎం శోభ, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, బ్లాక్ టూ అధ్యక్షుడు భరత్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయండి

● ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, సెప్టెంబరు 18: తాండూరు నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసేందుకు సీఎం సానుకూలంగా ఉన్నందున అవసరమైన అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. చిలుక వాగు పక్షాళన కాగ్నా వాగు నుంచి తాండూరు పట్టణానికి తాగునీటిని అందించే కొత్త పైపులైన్, చెక్‌డ్యామ్ నిర్మాణానికి పూర్తిస్థాయి అంచనాలతో ప్రణాళిక సిద్ధం చేయాలని పబ్లిక్ హెల్త్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తాండూరు మీదుగా మహబూబ్‌నగర్ వెళ్తున్న జాతీయ రహదారి ఎన్‌హెచ్ 167 నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా విద్యార్థులకు నర్సింగ్ కళాశాలను అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్, నేషనల్ హైవే డీఈ నరేందర్, డీఈ సాజీద్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, మున్సిపల్ డీఈ మహిపాల్, ఏఈ ఖాజా హుస్సేన్ ఉన్నారు.

గణేశ్ లడ్డూలకు రికార్డు ధర


కొడంగల్ రూరల్: వేలంలో గణేశ్ లడ్డూను దక్కించుకున్న నరహరిగౌడ్

కొడంగల్ రూరల్, సెప్టెంబరు 18: గణనాథుడి లడ్డూకు వేలంలో రికార్డు ధర పలికింది. నియోజకవర్గంలోని దుద్యాల్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో మంగళవారం వినాయక మండపం దగ్గర వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన మాజీ సైనికుడు నరహరిగౌడ్ రూ.లక్షా నాలుగు వేలు వేలం పాడి లడ్డూను దక్కించుకున్నాడు. అదేవిధంగా కలశాన్ని రూ.31వేలకు రాములు, శాలువాను రూ.17వేలకు పాతకొడంగల్‌కు చెందిన ఆంజనేయులు, పండ్లు రూ.18వేలకు దోర నర్సప్ప దక్కించుకున్నారు. గ్రామంలో ఇప్పటి వరకు వేలంలో లడ్డూకు ఇంత ధర పలకడం ఇదే మొదటిసారి అని గ్రామస్తులు తెలిపారు. వేలంలో లడ్డూను దక్కించుకున్న నరహరిగౌడ్ సినీ నటుడు (బాహుబలి విలన్) ప్రభాకర్‌కు స్వయాన సోదరుడు.

దోమ: మండలంలోని బొంపల్లి గ్రామంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని మంగళవారం రాత్రి నిమజ్జనం చేశారు. లడ్డూ వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన పఠాన్ ఇంతియాజ్ అనే ముస్లిం యువకుడు రూ.32వేలకు గణేశ్ లడ్డూను దక్కించుకున్నాడు. మతసామరస్యాన్ని చాటుకున్న పఠాన్ ఇంతియాజ్‌ను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


ధారూరు: కేరెల్లిలో గణేష్ లడ్డూతో రాజేందర్ రెడ్డి

ధారూరు: కేరెల్లిలో వినాయక నిమజ్జనం సందర్భంగా మంగళవారం రాత్రి హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేష్ లడ్డూలను ఉత్సవకమిటీ నిర్వాహకులు వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి ఏ.రాజేందర్‌రెడ్డి రూ.1.31లక్షలకు గణేశ్ లడ్డూను దక్కించుకున్నారు.


పరిగి: గణేశ్ లడ్డూతో నిర్మలపెట్యా

పరిగి: టీచర్స్‌కాలనీలో గల శ్రీఅమృతాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామసేన యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం గణేశ్ లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో నిర్మలపెట్యానాయక్ పాల్గొని రూ.62వేలకు లడ్డూను దక్కించుకున్నాడు. ఈ లడ్డును స్థానిక కౌన్సిలర్ వారాల రవీంద్ర చేతుల మీదుగా అందజేశారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

బొంరాస్‌పేట్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి యువకుల నృత్యాలు, ఆటాపాటలతో వినాయకులను నిమజ్జనం చేశారు.


ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ మణిహరి సొసైటీలో గణేశ్ లడ్డూ దక్కించుకున్న శ్రీధర్


బొంరాస్‌పేట్: వినాయకుడి శోభయాత్ర నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 18: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడ్చల్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మేడ్చల్‌లోని కేఎల్‌ఆర్ వెంచర్‌లో నివాసముంటున్న మాధవ్‌రావు బుధవారం తన భార్య రత్నం(50)తో కలిసి బైక్‌పై నగరంలోని కేపీహెచ్‌బీ కాలనీకి బయల్దేరాడు. ఈ క్రమంలో మేడ్చల్‌లోని పోలీస్‌స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో రత్నం అక్కడికక్కడే మృతి చెందింది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

మోమిన్‌పేట్, సెప్టెంబరు 18: ఉరేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మోమిన్‌పేట్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ అరవింద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బురుగుపల్లి గ్రామంలో వడ్డె మానస(32)కు సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్‌తో ఎనిమిదేళ్ల కింద వివాహమైంది. కాగా భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. అప్పటి నుంచి మద్యానికి బానిసైన మానస తన అక్కతో కలిసి బురుగుపల్లి చౌరస్తాలో అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. మంగళవారం రాత్రి బయటకు వెళ్తానని బయల్దేరిన మానస తిరిగిరాలేదు. బుధవారం ఉదయం రాళ్లగూడుపల్లి గ్రామానికి వెళ్లే దారిలో శ్రీరాచన్న స్వామి ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్డుకు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్‌ఐ అరవింద్ సిబ్బందితో వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. మానస మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి అక్క నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మృతి


లక్ష్మప్ప(ఫైల్)

యాలాల, సెప్టెంబరు 18: చెరువులో పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో చోటుచేసుకుంది. యాలాల ఎస్‌ఐ శంకర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చెన్నారంలో ఓ వ్యక్తి గత నాలుగు రోజుల క్రితం మృతి చెందగా దశదినకర్మలో సమీప బంధువైన కోనగిరి లక్ష్మప్ప(35) పాల్గొన్నాడు. అనంతరం దశదినకర్మకు సంబంధించిన పూజా సామగ్రిని లక్ష్మప్ప మంగళవారం సాయంత్రం చెన్నారం గ్రామ సమీపంలోని రాయకుంట చెరువులోకి వదిలేందుకు వెళ్లాడు. ఎంతసేపైనా లక్ష్మప్ప ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులు చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. అప్పటికే లక్ష్మప్ప నీటిలో తేలుతూ కనిపించాడ. దీంతో వెంటనే లక్ష్మప్పను బయటికి తీయగా అప్పటికే మృతిచెందినట్లు గమనించారు. లక్ష్మప్పకు ఈత రాకపోవడం వల్లే మృతిచెంది ఉండవచ్చని కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపారు. మృతుడి భార్య సుకన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శంకర్ తెలిపారు.

కత్తితో దాడి.. ఇద్దరికి గాయాలు

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 18 : కత్తితో దాడి చేసి ఇద్దరిని గాయపరిచిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన రంజీత్, సంతోష్, పవన్, విక్రమ్ అనే నలుగురు కలిసి పట్టణంలోని కిష్టాపూర్ సాయినగర్ కాలనీలో అద్దెఇంట్లో నివాసముంటున్నారు. ఈ నలుగురు కలిసి సమీపంలోని విత్తన పరిశ్రమలో విత్తనాలు కొని వాటిని బీహార్‌కు తరలించే వ్యాపారం చేస్తారు. బుధవారం వ్యాపార విషయమై నలుగురూ ఇంట్లో కూర్చుని మాట్లాడుకుంటున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లో చొరబడి కత్తితో సంతోష్, విక్రమ్‌లపై దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడిలో సంతోష్ మెడపై తీవ్రగాయం కాగా పవన్ స్వల్పంగా కత్తి పోటుకు గురయ్యాడు. దీంతో వారిని సమీప ఆస్పత్రిలో చేర్పించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆటోను ఢీ కొన్న వాహనం.. పలువురికి గాయాలు

పూడూరు, సెప్టెంబరు 18 : అతివేగం, అజాగ్రత్తగా వస్తున్న ఓ వాహనం ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు గాయాలపాలయ్యారు. ఈ ఘటనకు సంబంధించి చెన్‌గోముల్ ఎస్‌ఐ మధుసూదనరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన ఊషనప్ప భార్య బందెమ్మ, కొడుకులు నర్సింహులు, నర్సింహులు, చెల్లెలు శారద, విష్ణువర్ధన్, విజయ కలిసి బుధవారం అనంతగిరి గుట్టకు వెళ్లారు. అక్కడ దైవదర్శనం అనంతరం ఆటోలో పూడూరు మండలంలోని దామగుండం గుడికి వెళుతున్నారు. ఈ క్రమంలో పూడూరు గేటు సమీపంలోకి రాగానే అతివేగం అజాగ్రత్తగా వస్తున్న అశోక్‌లేల్యాండ్ వాహనం ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న ప్రయాణికులు కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో నర్సింహులు, సాయి, శారద, విష్ణువర్దన్, ఊషప్పకు తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరికి స్వల్పగాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మధుసూదనరెడ్డి తెలిపారు.

క్రీడల్లో రాణించి ఉద్యోగాలు సాధించాలి


వాలీబాల్ క్రీడాకారులతో పరిగి సీఐ శ్రీనివాస్

కులకచర్ల, సెప్టెంబరు 18: క్రీడల్లో రాణించి ఉద్యోగాలు సాధించాలని పరిగి సీఐ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం జోనల్ స్థాయి అండర్ 14, 17 వాలీబాల్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగులయ్య, ఎంఈవో హబీబ్ అహ్మద్, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, ఎస్సై అన్వేష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి గోపాల్‌నాయక్, పీడీలు ప్రవీణ్‌కుమార్, ఖాజా, హెచ్‌ఎంలు అంజిలయ్య పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో పార్కును ఏర్పాటు చేయాలి


చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఘట్‌కేసర్, సెప్టెంబరు 18: రోజురోజుకు విస్తరిస్తున్న ఘట్‌కేసర్ ప్రజల అవసరాల కోసం వాకింగ్ ట్రాక్‌తోపాటు ఒక పార్కును ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్‌ను బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఘట్‌కేసర్ పట్టణ ప్రజలకు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసేందుకు సరైన స్థలం లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఘట్‌కేసర్‌లోని హైదరాబాద్-వరంగల్ జాతీయరహదారి పక్కన అవుటర్ జంక్షన్ కోసం సేకరించిన స్థలంలో పార్కును ఏర్పాటుచేస్తే ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. హెచ్‌ఎండీఏ సంస్థకు ఈప్రాంతం నుంచి పెద్దఎత్తున నిర్మాణ అనుమతులకు ఫీజులు చెల్లిస్తున్నట్లు గుర్తుచేశారు. కానీ సదరు సంస్థ మాత్రం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పని చేపట్టలేదన్నారు. పార్టీలకతీతంగా మున్సిపాలిటీ పాలకవర్గం తీర్మానం చేసి హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు, ప్రభుత్వానికి పంపించాలని కోరారు. చైర్‌పర్సన్‌ను కలిసిన వారిలో సీపీఎం నాయకులు చింతల యాదయ్య, సబిత, యాదగిరి, చంద్రమోహన్, ఇనాయత్‌ఖాన్, బాబుచారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం


బషీరాబాద్: కొర్విచెడ్ ఘనిలో సన్మానం పొందిన ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు

బషీరాబాద్, సెప్టెంబరు 18: మండలంలోని కొర్విచెడ్ ఘని పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు భీమప్ప, ఎల్లప్ప, అనిత, జగ్గమ్మలను స్థానిక ప్రాథమిక పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పార్వతమ్మ శాలువా, పూలమాలలతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుడు నాగరాజుతో పాటు పంచాయతీ కార్యదర్శి రాజు, మాజీ ఎంపీటీసీ వడ్డే శ్రీను, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వడ్డే ఉల్లప్ప, మధ్యాహ్న భోజన ఏజెన్సీ మహిళలు, ఏఎన్‌ఎంలు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, అంబన్న పాల్గొన్నారు.

మోమిన్‌పేట్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులను ప్రత్యేక అధికారి పూర్ణచందర్‌రావు బుధవారం సన్మానించారు. ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మనోహరచక్రవర్తి, గోపాల్, మన్మోహన్‌రెడ్డి, మల్లేశం, గౌరీ శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, అరుణ్‌కుమార్, రమేశ్, నిలాంబిక, శ్రీనివాస్, పద్మారావు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.


మోమిన్‌పేట్: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మండల ప్రత్యేక అధికారి పూర్ణచందర్‌రావు

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా సరళ


ప్రిన్సిపాల్ సరళ

పూడూరు, సెప్టెంబరు 18: స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా సరళ బదిలీపై వచ్చారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన శ్రీదేవి బంట్వారం మండలంలోని మోడల్ స్కూల్‌కు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు పూడూరు మోడల్ స్కూల్‌కు నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ సరళ బుధవారం బాధ్యతలు చేపట్టారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా ఉంటాం


అనిల్ భార్యకు రూ.లక్ష చెక్కును అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

వికారాబాద్, సెప్టెంబరు 18: అత్తెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన ఉపాధ్యాయుడు అకిల్ కుటుంబానికి అండగా ఉంటామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. వికారాబాద్ సంఘం తరుపున బుధవారం రూ.లక్ష చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అనిల్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ వచ్చేలా చొరవ తీసుకుంటామన్నారు. ఆయన వెంట అమర్నాథ్, కేదార్‌నాథ్, రాఘవేందర్, బాబ్యానాయక్, వీరకాంత్, మహేందర్ రెడ్డి, బస్వరాజు, మాణిక్యం, సీహెచ్.శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు రాజశేఖర్, కిష్టారెడ్డి, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

● **బొంరాస్‌పేట్:** అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని మండలంలోని మహంతీపూర్ గ్రామానికి చెందిన పలువురు తహసీల్దార్ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు.

● **తాండూరు:** స్వచ్ఛభారత్ స్వచ్ఛత హీ 2020-24 కార్యక్రమంలో భాగంగా బుధవారం రెండవ రోజు తాండూరులోని పబ్లిక్ టాయిలెట్‌లను, మురుగు కాల్వలను మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి శుభ్రం చేయించారు. ఆయన వెంట సానిటరి ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ ఉన్నారు.

● **వికారాబాద్:** ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్‌లకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీన ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు నేరుగా సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు. వివిధ విభాగాల్లో 57 సీనియర్ రెసిడెంట్స్ పోస్టులకు సంబధించి హెచ్‌టీటీటీపీఎస్ :జీఎంసీవీఐకేఏఆర్‌ఏబీఏడీ.ఓఆర్‌జీ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

● **ఘట్‌కేసర్:** ఈనెల 20, 21, తేదీల్లో జోనల్ స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించి జోనల్ జట్లను ఎంపిక చేయనున్నట్లు జోనల్ క్రీడల కార్యదర్శి కె శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్‌లోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌లో జరిగే పోటీల్లో ఘట్‌కేసర్, మేడిపల్లి మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. వివరాలకు 92913030909, 8978904097, 9390068408 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

● **కులకచర్ల:** బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం స్థానిక పాఠశాలల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల, కేజీబీవీ, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నర్సింహులు, సంజమ్మ, రామచంద్రయ్య పాల్గొన్నారు.

● **బంట్వారం(కోట్‌పల్లి):** ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల21లోగా ఫిర్యాదు చేయాలని కోట్‌పల్లి ఎంపీడీవో డానియల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● **బషీరాబాద్:** బషీరాబాద్ ఎస్‌ఐ ఏం.ఏ.గఫార్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సభ్యులు కొవ్వూరి నరేష్ బుధవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల కొత్త ఎస్‌ఐగా ఇక్కడ బాధ్యతలు చేపట్టినందున మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు ఆయన తెలిపారు.

● **బంట్వారం:** బంట్వారం ఆదర్శపాఠశాల, కళాశాలలో హావర్లీ బేస్డ్ ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● **కీసర:** బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నల్లా వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రశాంత్, ఆంజనేయలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

● **దోమ:** గుండాలకు చెందిన పెద్ద అంజిలమ్మ బుధవారం మృతిచెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట దస్తయ్య, చెన్నయ్య, శ్రీనివాస్, చిన్నయ్య ఉన్నారు.

ఎమ్మార్‌సీఈకి చేరుకున్న ఇన్ఫోసిస్ మేక్ మొబైల్ ల్యాబ్

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 18: విద్యార్థులు ప్రయోగాలు చేసుకోవటానికి ఇన్ఫోసిస్ మేక్ ల్యాబ్ ఏయవీల్స్ మొబైల్ ల్యాబ్ వాహనం బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ మల్లారెడ్డి యూనివర్సిటీ ఎమ్మార్‌సీఈకి చేరుకుంది. కళాశాల విద్యార్థులకు ప్రయోగాల పట్ల అవగాహన కల్పించడానికి మొబైల్ ల్యాబ్‌ను ఇన్ఫోసిస్ వారు ప్రారంభించి కళాశాలల విద్యార్థుల వద్దకు తీసుకు పోతున్నామని సంస్థ సభ్యులు తెలిపారు. మొబైల్ ల్యాబ్ 23వ తేదీ వరకు కళాశాలలో అందుబాటులో ఉంటుందని ల్యాబ్ నిర్వాహకులు సంతోష్, కార్తీక్ తెలిపారు.

క్రీడా పోటీల్లో గురుకుల విద్యార్థి ప్రతిభ


ముడావత్ సుభాష్

కొడంగల్, సెప్టెంబరు 18: ఈ నెల 15న పరిగి పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో గురుకుల విద్యార్థి ప్రతిభ కనబర్చాడు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గిరిజన గురుకుల కళాశాలకు చెందిన యంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ముడావత్ సుభాష్ 100 మీటర్ల పరుగు పందెంలో 12 సెకన్‌లలో పూర్తి చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు.

ఫ్లెక్సీల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తాండూరు, సెప్టెంబరు 18: 'కళ్లెదుటే అక్రమాలు, కదలని బల్దియా' అనే శీర్షికన ఈనెల 16న ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. 'ఈ స్థలం మా పూర్వీకులది' అని పేర్కొంటూ ఏర్పాటు చేసిన అట్టి ఫ్లెక్సీలను అక్రమ లేఅవుట్ దారులు తొలగించారు.

ఒకే ఈతలో రెండు లేగదూడలు జననం


రెండు లేగ దూడలకు జన్మనిచ్చిన ఆవుతో పాడి రైతు

దోమ, సెప్టెంబరు 18: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో పాడి రైతు సర్పని ఇస్సయ్యకు చెందిన పాడి ఆవు ఒకే ఈతలో రెండు లేగదూడలకు జన్మనిచ్చింది. అందులో ఒకటి ఆడ, మరొకటి మగ దూడలు ఉన్నాయని తెలిపాడు. పాడి ఆవు రెండు లేగదూడలకు జన్మనివ్వడం సంతోషంగా ఉందని ఇస్సయ్య తెలిపాడు.

సామాజిక తనిఖీని పకడ్బందీగా నిర్వహించాలి

మోమిన్‌పేట్, సెప్టెంబరు 18: ఉపాధిహామీ సామాజిక తనిఖీని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి పూర్ణచందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి 15వ విడత పనులపై బుధవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధిహామీ కింద చేపట్టిన పనులను గ్రామాల వారీగా ఆడిట్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. తనిఖీ అనంతరం మండల కేంద్రంలో బహిరంగ సభలో వివరాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, యంపీవో యాదగిరి, ఈసీ వికాస్, ఏపీవో శంకరయ్య పాల్గొన్నారు.

కుక్కలకు రేబిస్ టీకాలు తప్పక వేయించాలి



కుక్కలకు రేబిస్ టీకాలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర, సెప్టెంబరు 18 కుక్కలకు రేబిస్ టీకాలు తప్పక వేయించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. రేబిస్ ఫ్రీ తెలంగాణ బ్లూక్రాస్ ఆఫ్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో రేబిస్ సామూహిక రేబిస్ టీకా శిబిరాన్ని చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి నాగారంలో ప్రారంభించారు. నాగారం పరిధిని రేబిస్ ఫ్రీ మున్సిపాలిటీగా మార్చడానికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్ర కుమార్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, పంగ హరిబాబు పాల్గొన్నారు.